# ఎర్రబెల్లి దయన్నకే మా మద్దతు



పాలకుర్తి బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న అజీమ్

- కష్టకాలంలో అండగా నిలిచారు..
- మంత్రి ఆదరణ మరువలేం
- దివ్యాగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు అజీమ్

పాలకుర్తి, అక్టోబర్ 31 : తమ మద్దతు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకే అని దయన్న దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ అజీమ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశాన్ని రావుల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం అజీమ్ మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దివ్యాంగులకు ఎనలేని సేవలు అందించి వారి సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దివ్యాంగులకు సహకారం అందించారని తెలిపారు. నియోజకవర్గంలో బ్యాటరీ ట్రై సైకిళ్లు, బైకులు కొనుగోలు చేసి ఉచితంగా అందించారన్నారు. కరోనా కష్టకాలంలో ఆదుకుని అండగా నిలిచారన్నారు. దివ్యాంగులకు దయాకర్‌రావు ఆదరణ మరువలేమన్నారు. వారి కోసం ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో దివ్యాంగుల నియోజకవర్గం నాయకులు మంద ఎల్లయ్య, దిండిగాల వెంకన్న, సంఘం మండల అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామి, కోశాధికారి భూక్యా బిక్కు, నాయకులు జిలుకర శ్రీనివాస్, నారగోని యాకయ్య, అనపర్తి మధు, శివరాత్రి వెంకటేశ్, స్వర్ణ, శోభ, రెడ్యానాయక్, సంధ్య పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 45 మందికి జరిమానా

పోచమ్మమైదాన్, అక్టోబర్ 31: వరంగల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు రోజులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 45 మంది పట్టుబడినట్లు ట్రాఫిక్ సీఐ వెంకన్న మంగళవారం తెలిపారు. వీరికి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ. 50,100 జరిమానా, మరో ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష విధించారని పేర్కొన్నారు. అలాగే, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన నలుగురికి రూ. 2,800 జరిమానా విధించారని పేర్కొన్నారు.

## మృతుడి కుటుంబానికి 'పల్లా' సాయం

బచ్చన్నపేట, అక్టోబర్ 31 : మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చెక్క లక్ష్మయ్య ఇటీవల మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని మంగళవారం బీఆర్ఎస్ స్థానిక నాయకులు పరామర్శించారు. జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి పంపించిన రూ. 5 వేల నగదును నాయకులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్, గ్రామ అధ్యక్షుడు కొప్పురపు సిద్ధారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్ గౌడ్, నాయకులు ఆంజనేయులు, శివకుమార్, శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న బీఆర్ఎస్ నేతలు

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం..

వరంగల్ చౌరస్తా, అక్టోబర్ 31: కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ 27వ డివిజన్ పరిధిలోని రాంకీ విల్లాస్‌లో నివాసముంటున్న 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ అనారోగ్యంతో బాధపడుతుండగా మంగళవారం ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా అతడి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ భయ్యాస్వామి, బీఆర్ఎస్ నాయకులు దుబ్బ శ్రీనివాస్, మనోహర్, డివిజన్ కార్యకర్తలు ఉన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

## రాష్ట్రస్థాయి జూడో పోటీలకు గుడి బడి విద్యార్థుల ఎంపిక

కాశీబుగ్గ, అక్టోబర్ 31: కాశీబుగ్గలోని ప్రభుత్వ నరేంద్రనగర్(గుడిబడి) పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌జీఎఫ్‌ఐ) నిర్వహించిన జిల్లాస్థాయి జూడో పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు తాటికొండ కుమారస్వామి మంగళవారం అభినందించారు. బాలికల విభాగంలో 27 కేజీ విభాగంలో వంకిడి సిరిచందన, 32 కేజీ విభాగంలో సింగారపు మనస్విని, 44 కేజీ విభాగంలో మునావత్ స్వాతి ఎంపికయ్యారు. బాలుర విభాగంలో 35 కేజీ విభాగంలో అజ్మీరా అక్షయ్, 40 కేజీ విభాగంలో మంద సందేశ్, 50 కేజీ విభాగంలో బలబద్ర హరిచరణ్ ఎన్నికైనట్లు హెచ్‌ఎం తెలిపారు.

# అభివృద్ధి ప్రదాత ఎర్రబెల్లిని మరోసారి గెలిపించాలి

**ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు**

దేవరుప్పుల, అక్టోబర్ 31: పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రభాగాన నిలిపిన మంత్రి ఎర్రబెల్లిని మరోసారి గెలిపించాలని ఉషాదయాకర్‌రావు కోరారు. దేవరుప్పుల శివారు దాదాసాహెబ్ కాలనీలో మంగళవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. స్వరాష్ట్రంలో గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారాయన్నారు. మంత్రిగా దయాకర్‌రావు పల్లె ప్రగతిలో పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను సమగ్రాభివృద్ధి చేశారన్నారు. మరోవైపు తండాను జీపీలు చేయడంతో అవి స్వయం పాలనలో ఉన్నాయన్నారు. దయాకర్‌రావును గెలిపించి మరింత అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని కోరారు. కాలనీలోని కుటుంబాలన్నీ బీఆర్ఎస్ పక్షాన నిలవడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మండల ఇన్‌చార్జి మనోహర్‌రావు, గ్రామ అధ్యక్షుడు లొడంగి వెంకన్న, స్థానిక సర్పంచ్ ఈదునూరి రమాదేవి, ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ దశరథ, బీఆర్ఎస్ నాయకులు కమాల్ సాహెబ్, జోగు సోమనర్సయ్య, కిష్టయ్య, అశోక్‌రెడ్డి, భిక్షపతి, తీగల సత్తయ్య, గంగరాజ్, ఐలుమల్లు, నీలారపు వేణు, గొడిశాల మల్లేశ్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉషాదయాకర్‌రావు



బూత్ లెవల్ సమావేశంలో మాట్లాడుతున్న చింత రవి

## అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

**బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి**

దేవరుప్పుల, అక్టోబర్ 31: ప్రజలు అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి కోరారు. తండాలను జీపీలు చేసి అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. నల్లకుంట తండాలో మంగళవారం గ్రామ అధ్యక్షుడు సంతోష్ అధ్యక్షతన బూత్ లెవల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చింత రవి మాట్లాడుతూ నల్లకుంట తండాను మంత్రి ఎర్రబెల్లి ప్రత్యేక చొరవతో జీపీగా చేశాడన్నారు. నల్లకుంటతండా వాగుపై రూ. 5 కోట్ల వ్యయంతో హైలెవల్ వంతెన మంజూరైనట్లు పేర్కొన్నారు. కార్యకర్తలు బీఆర్ఎస్‌కు అత్యధిక ఓట్లు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బానోత్ రాజన్న, గ్రామ ఇన్‌చార్జి పాము మోహన్, మండల అధికారి ప్రతినిధి సుడిగెల హనుమంతు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొడకండ్ల : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### కొడకండ్లలో..

కొడకండ్ల : మండలంలోని గ్రామాలు, తండాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సింధె రామోజీ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పసునూరి మధుసూదన్ ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోసం ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. దీనిపై ప్రజల నుంచి మంచి స్పందన వచ్చినట్లు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

## 'సుందర్ సేవలు అభినందనీయం'

పాలకుర్తి, అక్టోబర్ 31: ప్రజలను కోతుల బెడద నుంచి విముక్తి కలిగించడానికి ఏల సుందర్ చేస్తున్న కృషి అభినందనీయమని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు దేవరుప్పులకు చెందిన బీఆర్ఎస్ మండల నాయకుడు ఏల సుందర్ మంకీ క్యాచర్స్ స్పెషల్ టీమ్‌ను తిరుపతి నుంచి దేవరుప్పుల, కొడకండ్లకు పిలిపించారు. మంగళవారం మండల కేంద్రంలో జడ్పీ పాఠశాల వెనుక బోన్‌లు ఏర్పాటు చేసి 50 కోతులను పట్టారు. సర్పంచ్ యాకాంతరావు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నవీన్‌కుమార్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మదార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాఘవరావు, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు మేడారపు సుధాకర్, వీరమనేని సోమేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రం

కేసముద్రం, అక్టోబర్ 31: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మేకిన్ ఇండియా పేరుతో కార్మికుల శ్రమను దోచేలా కార్పొరేట్, పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మికచట్టాలను సవరిస్తోందని చెప్పారు. కార్మికచట్టాలను కాలగర్భంలో కలుపుతోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. వడ్డెబోయిన లక్ష్మీనర్సయ్య, దాసరి లింగస్వామి, జిలాని, పట్ల సుధాకర్, శ్రీను, నరేశ్, వెంకన్న, రాజు, మౌలానా, శ్రీను, కిషన్‌రావు, బాలాచారి, ఉప్పలయ్య, రవి ఉన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ

గంగారం, అక్టోబర్ 31: మండలంలోని మడగూడెం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ రాజనర్సయ్య మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. రెడ్కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి, ఓడీసీఎంఎస్ చైర్మన్ దేశిడి శ్రీనివాసరెడ్డి, రాజు, రంజిత్, సారంగపాణి పాల్గొన్నారు.